

# ఢిల్లీ దర్బార్:

# కంసకథ

**వాకాటి పాండురంగరావ్...**






"ఓరబ్బీ బంగారుసామీ !" .... అని హర్షాతిశయంతో—కనాట్ ప్లేస్‌లో రీగల్ టాకీసు వద్ద నిల్చున్న క్రొత్తయ్య వీపు తట్టాడు. ఉండవిల్లివారి మూడో అబ్బాయి వీరవెంకట సత్యనారాయణసుందరం... ఒక (కాకపోతే ఇంకొక) నిముషకాలం క్రొత్తవాడి దేహం చుట్టూ ఒక పొర ఏర్పడింది. అతడికి ఈ విశాల మానవ ప్రపంచమంతా మసక మసకగా ఓ విధమయిన ఎరుపు రంగులో ఉన్నట్లనిపించింది.... కళ్ళు తిరుగుతున్నాయేమో నన్న భయం వచ్చింది క్రొత్తయ్యకు.

వీపు తట్టిన వీరసుందరం ఆ రెండు నిముషాలూ కాస్త ఆపింటా నిల్చుని .... మళ్ళీ నవి విస్తూ అడిగాడు— "ఏంవోయ్ .... ఏవిటది ఇలా వచ్చావు ?"

క్రొత్తయ్య పాత మిత్రుడిని దేశ రాజధానిలో హఠాత్తుగా కలిసినందుకు మురిసిపోయి, తను ఏవిధంగా రెండు రోజుల ముందు, ఢిల్లీలోకి దిగుమతి అయిందీ వివరించాడు.

మాటల మధ్య అడిగాడు క్రొత్తయ్య : 'ఏమోయ్ ఉండవిల్లీ ! ఇందాక నువ్వు నా వీపు తట్టావు గుర్తుందా, అప్పుడు నాకు అంతా మసక మసకగా కన్పించింది ..... ఎందుకని, నైత్యం చేసిందంటావా?

"కాదురా అబ్బీ! అది ధూళి! ప్రసిద్ధి చెందిన ఢిల్లీ దుమ్ము!! నువ్వు పొద్దుటినుండి వీధులను కొలుస్తున్నావేమో, ఈ ఢిల్లీ మార్గ పరాగమంతా నీమీద ఓ రెండంగుళాల మందానికి పేరుకు పోయింది.... ఏం, నే నిలా ముట్టుకునేసరికి ఓ అయిదారు శొండ్ల పుష్పొడి విన్నొదిలి బయలుదేరింది. అదే ఆ పొగ. అందుకే ఆ మసక!—" అని ఆత్మ పరమాత్మల స్వరూపం భేదం వివరిస్తున్న ధోరణిలో చెప్పాడు ఉండవిల్లి.

అదీ ఇదీ అయింతర్వాత—"దాహమేస్తుందోయ్" అన్నాడు క్రొత్తయ్య.

భళ్లున ఢిల్లీ ఎండలా నవ్వాడు ఉండవిల్లి— "వెనకటి కెవడో కొండమీద కూర్చుని రాళ్లకోసం ఏడిచాట్ట .... " అన్నాడు.

క్రొత్తయ్య కేమీ అందలేదు.

"ఢిల్లీలో మంచినీళ్లు .... అందులోనూ ప్రియురాలి పరిష్వంగం లాంటి చల్లటి నీళ్లు నట్టనడి రోడ్డుమీద కూడా దొరుకును—" అని ప్రకటించాడు ఉండవిల్లి.

క్రొత్తయ్య దృష్టి నడిరోడ్డు మీదకు వెళ్లితే, తెల్లటి సున్నం గీతలు పలకరించాయి.

ఈలోపుగా ఉండవిల్లి ఒక బండి దగ్గర నిల్చుని "దో గ్లాస్ పానీ!" అన్నాడు. ఆ బండివాడు, తెల్లటి రేకు పెట్టెమీద ఉన్న ఒక బటన్‌ను నొక్కేసరికి— అంపశయ్యమీద ఉన్న భీష్ములవారికి అర్జునుడు బాణాలతో తెప్పించిన నీటి పూట లాటిది—గొట్టం గుండా గ్లాసులలోకి జారింది. ఆ హిమనీ నదోదకాన్ని ముదముతో గ్రోలినాడు క్రొత్తయ్య.

"అబ్బ! ఢిల్లీవాళ్లెంత ఉదారులోయ్! వెనకటికి అశోకుడుడూ వగైరా మాత్రమే ఇలా మంచి నీళ్ల ఏర్పాటు చేశారు. మన దేశంలో—" అన్న క్రొత్తయ్య వాక్యం ముగియకుండానే ఉండవిల్లి ఇచ్చిన నాలుగు పైసలను బండివాడు పుచ్చుకోవడం కంటబడింది.

"పంతులూ! ఇక్కడ అశోకు డెవడూ లేడు.... అంతా శోకుడూ, షోకుడూ మాత్రమే .... గ్లాసు నీళ్లు రెండు నయాపైసలు. కనుక మరీ తెనుగువాడిలా ఆశ్చర్యపడకు ...." అని మందలించాడు ఉండవిల్లి.

"అయితే .... నీళ్లతో వ్యాపారమా !!?"

"ఆహా, బేషుగ్గానూ .... వీళ్లకి నెలకు సుమారు రెండు వందల రూపాయలు వస్తాయిట .... అందుచేత అలా మాటిమాటికీ ఆశ్చర్యపడిపోయి గుడ్లని బయట పెట్టకు. కళ్లకు మంచిదికాదు...."

.... ఎల్. డి. క్లర్కుగా తన జీతం కన్నా ఈ మొత్తం ఎక్కువే నప్పించింది క్రొత్తయ్యకి.

ఉండవిల్లి అడిగాడు—"అయితే మరి నువ్వుండడం ఎక్కడ ?"

"నేను కరోల్‌బాగ్‌లో మా మామయ్య ఇంట్లో దిగాను ప్రస్తుతానికి—"

"అయితే ప్రస్తుతానికేం .... అలానే అక్కడే ఉండిపోయి అన్ని ఏర్పాట్లూ చేసేసుకో .... అదృష్టం కలిసొచ్చిన వాడివోయ్ ... ఢిల్లీలో మామయ్యలు అందరికీ ఉంటారేవిటి ?" అని క్రొత్తయ్య వీపు మళ్లా తట్టాడు. ఈసారి ధూళి కొద్దిగా మాత్రమే రేగింది.

"అబ్బే .... మా మామయ్యకు పెళ్లి కాలేదోయ్ .... వాడూ నా వయస్కుడే—" అని పెదవి విరిచాడు క్రొత్తయ్య.


"ఎట్టెట్టూ ? మీ మామయ్యకు పెళ్లి కాలేదన్నమాట .... అయితే కూతురు లేదన్నమాట—" అని చాల బాధపడ్డాడు. ఉండవిల్లి .... "సర్లే .... నువ్వేమిటి, టాంగావా, స్కూటరా, ఫట్‌ఫటియా?" అన్నాడు.

క్రొత్తయ్య బెదిరిపోయాడు.... "నే నదేదీ కాను నీ ఫ్రెండునిరా! ఒరేయ్ .... గుర్తులేదూ ...."

"అహ్హా!" అని రాక్షసుడిలా నవ్వి ఉండవిల్లి వివరించాడు—" అరె భయ్యా! నువ్వు ఇంటికి—అదిగో చూడు (ఆటోరిక్షాని చూపిస్తూ)అలాటి స్కూటర్ మీద వెళ్తావా, లేక ఇదిగో ఇప్పుడు భూకంపంతో వెళ్లిందే (అని నలుగురులు కూర్చోగల ఆటోరిక్షా లాటి దాన్ని చూపించి) ఆ "ఫట్ ఫటి" లో వెళ్తావా అని అడిగాను. టాంగా అంటే గుర్రపు బండన్న మాట !"

"అబ్బే! .... నేను బస్సే!" అని విశ్వేసి నవ్వేశాడు క్రొత్తయ్య ఢిల్లీవాసుడినన్న వాసనతో.

"అయితే సరేనోయ్ .... నేను నీకు రేపో ఎల్లుండో ఫోను చేస్తా .... ఏం ఆదివారం ఇండియా గేటుకేసి వెడదాం ....." అని క్రొత్తయ్య యొక్క ఆఫీసు ఫోన్ నెంబరు రాసుకుని— "జాగ్రత్త .... ఆరో



నెంబరో .... ఇరవైఏడో నెంబరో .... ఎక్కి .... కరోల్‌బాగ్ చేరుకో .... వస్తా—" అని వెళ్లిపోయాడు ఉండవిల్లి.

క్రొత్తయ్య నిదానంగా వెనక్కొచ్చి తా నెక్కవలసిన బస్సు నెంబరున్న ఒక బోర్డుని చూసి—దాన్ని అంటిపెట్టుకుని ఉన్న పొడుగాటి—కనీసం రెండు వందల మంది గల 'క్యూ' చివర చేరాడు. బస్సు క్యూలలో నిల్చుని నిల్చుని "ఎందుకొచ్చిన మనుష్య జన్మ ...." అని విసుగెత్తిపోయి చెట్లుగా మారి నట్లుగా, ఎదుటివైపు వరుసగా నిలబడి ఉన్న నేరేడు చెట్ల నిండా మిలమిల లాడుతున్న పండ్లను చూశాడు క్రొత్తయ్య. లాలాజల గ్రంథులూ అవి అల్లరి మొదలెడితే—"ష్ .... ఇది రోడ్డు! ఇది ఢిల్లీ!" అని మందలించాడు క్రొత్తయ్య .... "అటు చూడు .... బాగా చూడు!" అన్నాయి లాలాజల గ్రంథులు .... సూట్లు తొడుక్కున్నవారు, జరీ చీరలవాళు, రాలిన నేరేడు పళ్లని ఏరుకుంటుండడం కనపడింది.

.... "సరేలెండి .... ఇపుడు మీమాట విని వాటి కోసం వెడితే బస్సు పోతుంది....నేను రేపు మీకో పావుశేరు కొనిపెడతాగా—" అని వాటిని బుజ్జగించాడు క్రొత్తయ్య.

పదిహేను నిమిషాల తర్వాత ఒక బస్సొచ్చింది. ఒకరో ఇద్దరో ముందువైపు నుండి దిగారు. 'క్యూ' కాస్తా 'అక్యూ' అయింది. జనం చీమల్లా, మిడతల్లా, శత్రువుమీదికి సైనికుల్లా ఎగబడ్డారు. భుజాలతో తోసేవాళ్లు, పీకలు మాత్రం లోపలికి జాచి రెండు చేతులతో ఈద జాచేవాళ్లు, మోచేత్తో గుంపుని పొడుస్తూ దారిచేయ యత్నించేవాళ్లు, కమ్ములు పట్టుకుని వేలాడుతూ గబ్బిలాలని గుర్తుకు తెచ్చేవాళ్లు .... అన్నిటికన్న ఆశ్చర్యం ఈ కోలాహలం గరిమనాభిలో ఉన్న ఆడవాళ్లు .... (అవును .... వాళ్లు ఆడవాళ్ళే!)

ఈలోగా బస్సు కదిలింది.

చెట్టునించి రాలే ఆకుల్లాగా కొంతమంది క్రింద పడబోయారు. బస్సు గుమ్మంలో కాస్త ఖాళీ ఏర్పడినది చూచి వేగంగా పరుగెడుతున్న బస్సులోకి—అతి లాఘవంగా ఇద్ద రెక్కారు. మూడోవాడెక్కబోగా బస్సు కండక్టర్ గురిచూచి కుడికాలిని బస్సు బయటి గాలిలోకి విసిరాడు. ఆ విసురుకు బస్సెక్కబోయిన మూడోవాడు బస్సెక్కడం మాని, రోడ్డుమీద నిలవబోయి, ఆపని చెయ్యలేక, రోడ్డుమీద తన పొడవును కొలచుకుని, లేచి బట్టలు దులుపుకుని, అప్పుడే లండన్ నుండి విమానంలో దిగినవాడిలా బోలెడు ప్రకాశవంతమైన చిరునవ్వుతో—'అబ్బే ఇది మామూలే—' అన్నట్లుగా నడిచివచ్చి మళ్లీ బతికి నిల్చిన క్యూలోకి చేరాడు.

ఇంతా చేస్తే రెండు నిముషాలసేపు కాలేదు.

ఇదంతా చూసి సంభ్రమాశ్చర్యాందోళనాది రసాలలో తడిసి ముద్దయి చలికి వణికిపోతున్న క్రొత్తయ్యలోకి రెండు ప్రశ్నలు వచ్చాయి. (1) ఆవిధంగా ప్రయాణీకుల వైపు పాదాన్ని పంపే కండక్టర్ గొప్ప ఫుట్‌బాల్ ఆటగాడా ? (2) బస్సు కదిలాక ఆ వేగంలోనే బస్సులు ఎక్కడానికి యత్నించే ప్రయాణీకులు బహుశ సర్కసులో విద్యలు ప్రదర్శించేవాళ్లయి వుంటారా ?


ఈ ప్రశ్నలు అతడిని వేధిస్తుండగానే ఒక్కుమ్మడిగా నాలుగు బస్సులు రావడంతో 'క్యూ' అంతా కరిగిపోయింది. క్రొత్తయ్య కూడా ఒకదానిలో ఇరుక్కుని, 'సత్రా' పైసా లిచ్చి కరోల్‌బాగ్ చేరాడు. ఇంటికి వెళుతూ దారిలో తినుబండారాలమ్మే బళ్ల చుట్టూ, 'నాగరీకులు' నిల్చుని నానా రకాల గ్రాసవహా మేస్తూండడం గమనించాడు. "ఓహో .... వీళ్లిలా తిండి ఎక్కువగా వీధుల్లో తింటారు గనుకనే—ఈ ఊరి ఇళ్లల్లో వంటగది చాల చిన్నదిగా, మనవై పంతటి ప్రాముఖ్యం లేనిదిగా—ఉంటుంది...." అన్న థియరీ చాల రోజుల తర్వాత మెరిసింది క్రొత్తయ్య మెదడులో.

సరే, ప్రస్తుతానికి ఇల్లు చేరాడు క్రొత్తయ్య. రెండంతస్తుల మేడమీది వాటాలో ఉంటున్నాడు క్రొత్తయ్య వాళ్ల మామయ్య అనబడే చలపతిరావు. ఆ అరవైమూడు మెట్లూ ఎక్కి గది చేరేసరికి ఆయాసం వచ్చింది. క్రొత్తయ్యకు.... "వెధవ గదులూ వీళ్లూను—" అని తిట్టుకున్నాడు. ఇలాటి డాబామీది గదుల్ని ఈ ఊళ్లో "బర్సాతీ" అంటారట. 'బర్సాత్' అంటే వర్షం కదూ, వర్షం వస్తే మామూలుగా ఈ గదులు చిన్నసైజు వెనిస్ నగరంలా అయిపోతాయి. అందులోనూ ఈ ఊళ్లో గదుల గుమ్మాలకు 'గడప' ఉండదు .... కనక వర్షపునీరు గదిలోకి బయటక్కి

నిరాటంకంగా, పుట్టింటి కొచ్చిన ఆడకూతురిలా తిరుగుతుంటుంది. సరే .... 'గడప' లంటూ ఉండవు గనుక ప్రక్కింటబ్బాయితో లేచిపోతున్న కూతురిని ఉరిమిచూస్తూ—“మళ్ళీ నా గడప తొక్కకు ! ....” అని తండ్రిగారు కోప్పడే డైలాగులకు ఇక్కడ అవకాశం తక్కువ....

....అని ఆలోచిస్తున్న క్రొత్తయ్య కంటికి—ఎదురింటి క్రిందివాటా గుమ్మంలో నిల్చుని తల దువ్వుకుంటున “ఏకవీర” కన్పించింది. మామూలుగా ఆవిడ కిటికీదగ్గర కనపడుతుంది. లేదా, జుట్టు దువ్వుకోవడానికి ఇంట్లో చోటే లేనట్లుగా,జుట్టు విరబోసుకుని వీధిలోకి వచ్చి నిల్చుంటుంది. ఓ అర ఘంటలో ఆ పని ముగించి, మొహం కడుక్కుని, పౌడరద్ది, తిలకం దిద్ది ఇస్త్రీ చీర కట్టి పువ్వులా నిల్చుంటుంది రోజూ సాయంకాలం .... అంతే అలా రాత్రి ఎనిమిది గంటలకు ఆమె భర్త (అదేం ఉద్యోగమో ఆ మానవుడికి).... వచ్చేదాక ఆమె అలా గుమ్మాని కివతల నిల్చుని ఉంటుంది ఒంటరిగా .... అందుకని రిఫరెన్సు నిమిత్తం ఆవిడకు 'ఏకవీర' అని పేరు పెట్టాడు చలపతి. ఈ నామకరణం పద్ధతి అదీ ఆలోచిస్తున్న క్రొత్తయ్యకు నవ్వొచ్చింది. 'ఫక్కు' మని శబ్దం వినిపిస్తే ప్రక్కకు తిరిగి చూచాడు.

పైజామా మీద గళ్ళ చొక్కా వేసుకున్న



పంజాబీ పిల్ల ప్రక్క డాబామీద నిల్చుని జుత్తు అరబెట్టుకుంటోంది.

గొంతు సరిచేసుకుని మెడ విదిలించుకుని గిరితాళం తీసి లోపలికి అడుగుపెట్టాడు క్రొత్తయ్య. గది బయట గుమ్మం దగ్గర ఉన్న పాలసీసా అందుకని, దాని కాగితం మూతని చింపివేసి గిన్నెలోకి పాలు పోశాడు. మంచి మనసు పలికిన మాటలా ఉన్నాయి గిన్నెలోని పాలు. స్టవ్ వెలిగించాడు. పాలు కాగేలోగా స్నానం చేసి బట్టలు మార్చుకున్నాడు.అసలు మరి .... ఢిల్లీలో రోజుకు కనీసం రెండు స్నానాలన్నా చేయాలి. లేకపోతే ఒళ్ళు అనబడే దేహం ఉంది చూశారూ—అది చింతపండు బస్తాలా ఉంటుంది. సంవత్సరంలో ఆరు నెలలు ఇట్లా. అయితే మిగతా ఆరు నెలలూ ఉల్లిపాయమీది పొరల్లాగా బనియనుమీద చొక్కామీద, స్వెట్టర్ మీద కోటు చొప్పున తొడగాల్సి వస్తుంది. అది చలికాలం. అప్పుడిహ ప్యూనేమిటి, ప్రధానమంత్రేవిటి—అందరూ ఉలెన్ సూట్లు తొడిగే వాళ్ళే!అంటే చలికాలంలో బట్టలని బట్టి వాడు'వీడు' అనుకోవడానికి వీలులేదన్నమాట. అనగా శీతాకాలము సోషలిస్టు వ్యవస్థకు చాలా అనుకూలమయినది.—అని సిద్ధాంతీకరించ వచ్చును..... అను

# కంసకథ

కుంటూ కాఫీ త్రాగాడు క్రొత్తయ్య. రేడియో పెట్టుకున్నాడు. జీర జీరగా గోల గోలగా హైదరాబాద్ స్టేషన్ వినపడింది. అమ్మయ్య ! తెనుగు మాట వినపడుతూంది.—అదే పదివేలు—అని మురిశాడు తెనుగు గడ్డని విడిచి వారమయినా కాని తెనుగుబిడ్డ.

ఈలోగా బూట్లు టకటక లాడించుకుంటూ చలపతి విచ్చేశాడు..... “ఏరా ! కంసుడూ ! ఏవిటేవిటి చూశావ్ ఈవేళ ?” అని అడుగుతూ.

(క్రొత్తయ్య యొక్క అసలు పేరు కందాళ పాలెం సుబ్బరామయ్య. ఆ పేరులోని రెండు పదాల మొదటి అక్షరాలను కలిపేసి 'కంసు' డన్నాడు పేర్లు పెట్టటంలో అసమాన ప్రజ్ఞా ధురీణుడయిన చలపతి. ఈ విషయంలో ఇంచుమించు 'పోస్టు గ్రాడ్యుయేటు' స్థాయి నందుకున్న చలపతి ప్రతిభా సంపత్తికి మరి రెండు ఉదాహరణలు,—ఆఫీసు టైపిస్టు గాయత్రిని 'జందెప్పోగు' అని పిలవడమూ, ధర్మపత్నిని ఢిల్లీలో 'ఖర్మోపత్నీ' అనాలని సూచించడమూను.)

నావుడు. కంసు డిట్లనియె.

“పొద్దున్న కుతుబ్‌ని చూచి ఆఫీసు చేరాను. సాయంకాలం ఆఫీసు దగ్గరగా అదేదో భవన్‌లో చిత్రకళా ప్రదర్శన్ ఉంటే వెళ్ళి వచ్చాను.

“ఇదిగో అబ్బాయ్ !.... పోస్టాఫీసు పనులు, బాకీలకు వెళ్లడాలు, టెలిఫోన్ పిలుపులు, చిత్రకళా ప్రదర్శనాలు .... లాటి వన్నీ ముగించడాని కెప్పుడూ కెప్పుడూ కూడా నీ టైముని వృథా చెయ్యకు .... ఆ కార్యాలన్నిటికినీ ఆఫీసు టైమునే వాడుము... అదీ ఇక్కడి ఆనవాయితీ ....” అని సూతుడి తాతలా చెప్పాడు చలపతి.

కంసుడు నవ్వాడు.

వెంటనే ఠావ్‌మని చప్పుడయింది. ఉలిక్కిపడ్డాడు కంసుడు.

చలపతి చిరునవ్వేసి—“వత్సా ! భయంపడకుము .... ఇవ్వాళ గురువారం కదూ, వార పత్రిక వచ్చి ఉంటుంది—” అని వివరించాడు.

“వారపత్రిక మా ఊళ్లో ఇంత చప్పుడు చెయ్యదే ..... ?” అన్న సందేహం వెలిబుచ్చాడు కంసుడు.

“వారపత్రిక చాల మంచిది. మీ ఊళ్లోనూ చప్పుడు 'చెయ్యదు' కాని, ఈ ఊళ్లో మాత్రం చప్పుడుతో 'వస్తుంది'—” అని వీధి వరండాలో కెళ్లి వారపత్రికను తెచ్చాడు చలపతి. వారపత్రిక చుట్టగా చుట్టబడి ఉంది. దాని చుట్టూ చిన్న జనపనార బంధం ఉంది.

“ఇది చూశావా .... ఇలా గొట్టంలా కట్టేసి 'వార' కాదు, 'దిన' కాదు 'మాసిక', 'వార్షిక' ల్ని కూడా గ్రెనేడ్లు బాంబులు విసిరినట్లు వీధిలోంచి రెండంతస్థుల మీదికి విసిరేస్తాడు పేపరువాడు. వాడి ఆ నైపుణ్యం, ఆవేగం, ఆ గురి, ఎంత అద్భుతమైనవంటే .... చూడ చక్కని రీవితో, రాములవారి బాణంలా, బెంగాలీ అమ్మాయి చూపులా ఏటవాలుగా వచ్చి గబుక్కున ఆ మేడ గోడను దాటి మన గది గుమ్మం ముందర—(వన్స్ అగైన్—) రాములవారి పాదాల దగ్గర అహల్య వలె—పడుతుంది పత్రిక. అదీ ఆ చప్పుడు—!!”

అంతకంతకూ పుంతలుగా వర్షిస్తున్న ఢిల్లీ వింతల క్రింద ఊపిరాడదేమో నన్పించింది కంసుడికి. మామూలు విషయం ఏదయినా మాటాడితే కాస్త గాలి ఆడుతుందేమో ననిపించింది.

“ఏరా చలపతీ ! రాత్రి సత్యజిత్‌రాయ్ సినిమా ఉంటుందిట .... వెళ్దామా—?” అని అడిగాడు.

“సత్యజిత్‌రాయా ? చూడాల్సిందే కాని .... ఇవ్వాళ ఏం వారం, గురువారం కదూ .... రాను .... నేను గురువారం రాత్రిళ్ళు ఎక్కడికీ రాను....”

“ఏం .... సాయిబాబా భక్తుడివా ?” అని అడిగాడు కంసుడు.

“అబ్బే .... అదేమీ కాదు. నేను అందానికి మాత్రమే భక్తుడిని, ఆనందం మాత్రమే భుక్తిగా కలవాడిని.....” అని అదేదో ధోరణిలోకి పడబోయి తట్టుకుని—“అబ్బే ! అది కాదోయ్.... గురువారం రాత్రిళ్లు నేను పాంట్లకూ, చొక్కాలకు బొత్తాలు కుట్టుకోవాలి !”

కంసుడి భ్రుకుటి ముడివడింది.

“అవునోయ్ కంసా ! ఈ ఊళ్లో చాకలాళ్లకూ బొత్తాలకూ పడదు. ఎంత పడదూ అంటే—ఆంధ్రులకూ, ఐకమత్యానికీ ఎంత పడదో, అంత పడదు. వారానికి పది బట్టలు చాకలాడికి వేస్తామనుకో. సగటున పది 'ఇన్‌టూ' రెండు—కనీసం ఇరవై బొత్తాలయినా పోతాయి. ఒకవేళ పోకుండా ఉన్నాయీ అంటే అవి బటన్లలా ఉండవు. అటుకు లుంటాయి చూశావూ అటుకులు—అల్లా ఉంటాయి. ముట్టుకుంటే ముక్కలయిపోతాయి. అంచేత ఈ బెడద లేదుర్కోడానికని .... వారంలో ఒకరోజు రెండు గంటలసేపు బొత్తాల పునరుద్ధరణకు కేటాయించాము. అది ఇవ్వాళే !” అని సూది దారం ఉండ, బొత్తాలు, కత్తెర తెచ్చుకుని దుకాణం తెరిచాడు చలపతి.

కంసుడు నిట్టూర్పు విడవబోయి — అటువంటి గొప్ప సన్నివేశానికి కేవలం నిట్టూర్పు లాటిది చాల అమర్యాదకరంగా ఉంటుందనుకుని వీధి వరండాలోకి వెళ్లి నిల్చున్నాడు. 'ఏకవీర' కూరలు బేరమాడతూంది. ఎదురింటి మేడమీది వాటాలో ఒకమ్మాయి టేబిలుమీద కాళ్లుంచి చదువుకుంటూంది. ఇంకా వెనకాల ఆ అమ్మాయి అక్కయ్య కాబోలు వంటచేస్తున్నట్లుంది. పక్కింటి పంజాబీ పిల్ల ట్రాన్సిస్టర్ రేడియోతో బాటు కూనిరాగాలు తీస్తూ డాబామీద విహరిస్తూంది. .... ఎంతసేపూ — ఈ వెధవ దృష్టికి అమ్మాయిలే గాని మరోటి కనపడదేం అని తన బల

42 వ పేజీ చూడండి

# ప్రేమ కః పగ్గాలు

నాకు తెల్సురా .... నేనేరా చచ్చిపోయిందీ .... అమ్మ కాదూ ....'' భాస్కరం తనే జానికమ్మగార్లై పోతున్నాడు.... వసంతను ఓదారుస్తున్నాడు. తాను ఏడుస్తున్నాడు.

పద్మావతి అలాగే స్థాణువులా ఉండిపోయింది. భాస్కరం జానికమ్మగారి ఉనికి చెరిగిపోయిన జాగాలోని 'జ్యోతి' లోని ఏదో శక్తి తనను లాగుతున్నట్లు అటే చూస్తున్నాడు.

* * *

అవతల మూర్తి సుబ్బారావుగారి దగ్గిరకెళ్లాడు. సరళా రామం ఏడ్చి ఏడ్చి యివతలికి వచ్చి తండ్రిని పెనవేసుకున్నారు.

''చూడు బాబూ ! ఈ పిల్లల్ని నాకు ఒప్పగించి వెళ్లిపోయింది. నన్ను కూడా తాను ఒక పసిపిల్లాడిలా సాకింది కదా ? నేను వీళ్లకు ఎలా ? ఎలా ? ....'' ఆయన దుఃఖించుతూ ''జానకి గొప్ప అన్యాయం చేసింది బాబూ !'' అన్నాడు.

''ఛా ! మీరే అలా యిదైతే భాస్కరం ఎలా చెప్పండి ! ఈ పిల్ల లెలా యిదౌతారు. ?.... నేను .... నేను .... యిలా అవుతుందని....అవుతుందని ..... '' మూర్తి మాటలకు సుబ్బారావుగారు కళ్లు ఒత్తుకునిపిల్లల్ని కౌగలించుకున్నారు.

''భాస్కరాన్ని మనిషి చేస్తాం దనుకున్నాను.... కాని, వాణ్ణి వాణ్ణి చాలా అన్యాయం చేసింది జానకి ... కన్నతల్లి భూమ్మీద పడేసింది. తప్పుకుంది .... ఈ పెంచిన తల్లి వాణ్ని మనిషిని పూర్తిగా చేసి .... వాణ్ని నాకు గాకుండా తానే ఎత్తుకుపోయింది. నన్ను ఒక జీవచ్ఛవంగా ....''

''పిల్లలున్నారు .... మీరు నిగ్రహించాలి'' మూర్తి మాటలకు ఆయన తేరుకుని ''ఆ అమ్మాయి ఎవరో.... కాస్త నరసమ్మా! వీళ్లకి .... '' అంటూ గృహస్థ ధర్మాన్ని జ్ఞాపకం తెచ్చుకున్నాడు. అక్కడున్న ఒక చుట్టాన్ని కేకలేస్తూ ......

''ఆమె పద్మావతి అనీ భాస్కరం క్లాసుమేటు'' మూర్తి అన్నాడు. అంతలో...

పద్మావతి వచ్చింది మెల్లిగా అక్కడికి. సుబ్బారావుగారికి మూర్తి పరిచయం చేస్తుండగా ఆమె పాదాలకు ఒంగి నమస్కారం చేసింది. ఆ పిల్ల యీ ప్రవర్తనకు ఆయన విస్తుబోయాడు.

''వద్దమ్మా ! పాపాత్ముణ్ని .... నాకు వద్దు ... జానకిలాంటిదేవతను తినేశానమ్మా''అన్నాడుఆయన.

''నేను మీరు .... నేను .... మీరు ..... మీరు ఏమీ అనకపోతే ఇక్కడే ఉండిపోతాను ....'' అని తల దించుకునే ఏదో అభూతశక్తి పలికిస్తున్నట్లు అంటోంది పద్మావతి.

సుబ్బారావుగారు చాలాసేపు గంభీరంగా ఉండిపోయారు.

''ఎందుకు తల్లీ ! భాస్కరానికి వాళ్ల పిన్ని కావాలి ... అది రాదు... ఈ పిల్లలికి తల్లి కావాలమ్మా ! ఇంకెవరు వచ్చినా ఆవిడ రాదు కదమ్మా? ఎందుకు కష్టాలు కోరి తెచ్చుకుంటావు ?'' అన్నా రాయన.

'నేను ! .... నన్ను క్షమించండి ! నేను వెళ్లలేను .... వెళ్లలేను ....'' పద్మావతి కన్నీటిబొట్లు రెండు ఆయన పాదాలమీద వెచ్చగా పడ్డాయి.

''నన్ను పొమ్మనకండి !''

''నాతో సహా నలుగురు పిల్లల్ని దిక్కులేని వాళ్లను చేసిందా దేవత ! పైగా ఈ ఇంటి యజమానురాలైన తాను మాకు పసితనం తప్ప ఏమీ మిగల్చలేదమ్మా ! .... అన్ని హక్కులూ ఆమె ఎవరికీ ఇవ్వకుండా తానే తీసుకుపోయింది. నేనూ భాస్కరం అంతా ఒకటే, తల్లీ ... ఉండమనీ, వెళ్లమనీ అనగల 'జానకి' లేదు ... ఇప్పుడింక నీ కెందుకీ కష్టాలు ....? మామీద సానుభూతా తల్లీ ?'' ఆయన బరువుగా లేచి పిల్లల్నిద్దర్నీ ఎత్తుకుని అక్కణ్నించి కదిలాడు.

బేలగా, దీనంగా చూసిన పద్మావతిని మూర్తి ''ఉహూ ...'' అని తల తిప్పి వారించి ధైర్యం పలికి.....''చెల్లీ? నువ్వొక్కతవే నమ్మా! అదృష్టవంతురాలివి .... వాళ్ల ''పిన్ని'' గారిని నువు చూడలేదు.....అందుకనే నువ్వే భరించాలి ఇదంతా. నీకు యీ శిక్ష తప్పదు .... వీళ్ల నందర్నీ ఆ 'దేవత' ప్రభావం నుంచి ఇవతలికి తేవాలీ, మన ప్రపంచంలోకి ''తేవాలీ' అంటే అది నీ ప్రేమని కాదు, నీ సహనాన్ని, త్యాగాన్ని ...'' అంటున్నాడు మూర్తి.

''నాకు తెల్సు .... నాకు తెల్సు ....'' గొణుక్కుంది నిశ్చింతగా, నమ్మకంగా పద్మావతి.

''ఆలోచించుకో.... బెంగపడకు.'' మని మూర్తి నిట్టూర్చాడు. అంతలోనే పద్మావతి ''భాస్కరం గారు నన్ను .... నన్ను .... పోల్చనేనా లేదు'' అంటూ నిరాశపడి ఏడిచింది.

మూర్తి నిగ్రహించుకుని,

''ఛా ! ఏమిటదీ ? నువ్వా అవనే చేస్తే ఇక ఈ ఇంటికి వెలుతు రెక్కడ ? ....'' అన్నాడు.

రెండు క్షణాల్లో పద్మావతి కళ్లు తుడుచుకుని లేచింది — నిశ్చయంగా నిలబడి ''ఔను ! పిల్లలిద్దర్నీ ఎత్తుకువెళ్లారు....ఆయన ఏం చూసుకుంటారు ?'' అంటూ పద్మావతి లేచి వెళ్లింది సుబ్బారావుగారు వెళ్లిన గదివేపు. వసంత, ముకుందరావూ నిశ్శబ్దంగా ఎదురువచ్చా రామెకు.

పద్మావతి వసంతను కౌగలించుకుంది.

''ఏడవకూడదమ్మా !'' అన్నది ధైర్యంగా.

''అన్నయ్య ఆ గదిలోనే అలాగే ....'' వసంత పద్మావతి గుండెల్లో తల దూర్చుకుని ఏడుస్తోంది.

ముకుందరావు ఈ కొత్త స్త్రీ ఎవరో తెలియక కాస్త తికమక పడుతూనే పొడిగా అన్నాడు.

''భాస్కరం బావ గురించే మా కందరికీ యిప్పుడు బెంగ''

''ఆయనకు తెలుసు. మీరు బెంగపడకండి ఈ ముగ్గురు పిల్లల బాధ్యతా వారిమీద ఉంది! రెండు రోజులలో సర్దుకుంటారు.'' అన్న పద్మావతి మాటలకు ముకుందరావు తనకు తెలియకుండానే ఆశపడ్డాడు. అంతలోనే భాస్కరం గురించి ఇంత తెసినట్లు చెపుతున్న ఈ కొత్త స్త్రీమూర్తిని — ఆమె ఒడిలో విశ్వాసంగా తల దూర్చి దుఃఖ మాపుకున్న తన భార్యను చూస్తూ రెండు క్షణాలు విస్తుపోయాడు కూడా.

''కాని... ఈ ఇంటికి ఆడదిక్కు ఎవరూ లేరు'' .... వీళ్లా పిల్లలు .... బావ మతిపోయి....''

''ఇష్షు !.... మీకు దండం పెడతాను... ఆమాట అనకండి .... ఈ ఇంటికి ఆడదిక్కూ ఉంది .... వారికి ... వారికి .... మతిపోలేదూ'' పద్మావతి ఆవేశంలో ఇంకేమీ అనలేదు. అన్నా వినడానికి ముకుందరావు అక్కడ లేదు. ఆశ్చర్యంగా బరువుగా అడుగులేస్తూ అవతలికి వెళ్లిపోయాడు.

'మీరు చాలాఆలస్యంగావచ్చారు...'తరువాతిమాట లను అస్పష్టంగా మింగేసిందిఏడుస్తూన్న వసంత.

''ఔను .... ఔను .... పాపిష్టిదాన్ని తల్లీ ! నేనూ ... కాని, ఇక ఈ దేహం ఇక్కణ్నుంచి ప్రాణాలతో వెళ్లదమ్మా! మీరు వద్దంటే నేను ఆవిడ దగ్గరికే వెళ్తాను తప్ప; ఇక మీ అన్నయ్యని మిమ్మల్నీ వదిలి వెళ్లనమ్మా ....'' గట్టిగా కౌగిలించుకుంది వసంతని పద్మావతి.

సుబ్బారావుగారు వసంత వెక్కిళ్లు విని వచ్చా డక్కడికి కాని, గట్టిగా కౌగలించుకుని వెక్కివెక్కి ఏడుస్తున్న ఆ ఆడపిల్లల్ని హార్ద్రపుగల ఓపిక లేక అలానే చూస్తూ ఊరుకున్నాడు. **సమాప్తం★**

---

# కంసకథ

14 వ పేజీ తరువాయి

హీనతను నిందించుకొనిన వాడయిన కంసుడికి, ఎదురింటికి పక్కింటి గుమ్మం ముందు నులక మంచంమీద కూచుని హుక్కా పీలుస్తున్న సిక్కు వృద్ధుడూ, సందు మొగదల వేడి వేడి 'టికీ' లను (కట్‌లెట్‌ల వంటివి) 'చోలే' తో (గుగ్గిళ్ల వంటిది) కలిపి అమ్ముతున్న బండివాడూ మొదలయిన ఆడేతర శాల్తీలు కూడా కన్పించాయి.

ఈలోపుగా గదిలో నుండి మాటలు వినపడినట్లుంటే అటు చూశాడు కంసుడు.

''.... అంతగా కావాలంటే రేపు సాయంకాలం కాస్సేపు 'కనాటింగ్' చేసి ఆ తర్వాత సత్యజితుణ్ని చూసి వద్దాం'' అన్నాడు చలపతి సూలోకి దారం ఎక్కిస్తూ—

''కనాటింగా ?!!''

''అదేనోయ్ .... కన్నాట్ ప్లేస్, కన్నాట్ సర్కస్ అనబడే—ఆ వృత్తాకారంలో ఉన్న బజారు వీధుల వెంబడి తిరగడం, మరోచోట అర్ధరూపాయకు దొరికే వస్తువుని అక్కడ రూపాయి పెట్టి కొనడం,— వగైరా పనులకు సంక్షిప్త నామధేయం క్రింద— కనాటింగ్ .... అంటారు.''

''ఓ''! అన్నాడు కంసుడు.

ఈలోగా హోటలువాడు కేరియర్ తెచ్చాడు. అన్నంతోబాటు, నిప్పులమీద కాల్చిన గోధుప్పిండి రొట్టెలనూ తిన్నారు మామా అల్లుళ్లు.

ఆ రాత్రి తెల్లవారింది.

ఇద్దరూ ఆరింటికి లేచి టూత్‌బ్రష్—పేస్టులతో పళ్లు తోముకొంటూ వీధివైపు నిల్చున్నారు. ఎదురింటి పక్కగా సందు మలుపు దగ్గర—ఒకడు చిన్న తోపుడు బండిమీద జంపకానా పరచి బట్టలను ఇస్త్రీ చేస్తున్నాడు.

''వాడిని 'ప్రెస్‌వాలా' అంటారోయ్. రజక మహారాజుల ధాటికి జడిసిన ఆత్మలు చాలవరకు బట్టల్ని ఇంట్లోనే ఉతుక్కుని .... ఇదుగో, ఇలా వీధుల్లో వస్తారు, వీళ్ల చేతికిచ్చి ఇస్త్రీ చేయించుకుంటారు.... ''

''సంచార రజకాలయం అన్నమాట !'' అన్నాడు. 'మొబైల్ లాండ్రీని' తెన్గించిన కంసుడు.

సరిగ్గా ఆ క్షణాన్నే—రోడ్డుమీద 'బర్ర్రుర్రు' మంటూ స్కూటరుమీద వెళ్తున్నా డొక దక్షిణాది పురోహితుడు ! గోచి పోసి కట్టిన ధోవతి, మీద తువ్వాలు, నుదుట విభూతి, చేతికి బంగారు కడియం, స్కూటర్ వెనుక తగిలించి ఉన్న సంచిలో దర్భకట్ట !! కంసుడి ఆశ్చర్యం ఆకాశాన్నందు కుంది ...

.... కాఫీ తాగుతుండగా చెప్పాడు చలపతి. "ఆయన ఒక అరవ పురోహితుడోయ్ ! వాళ్లకో సంఘం ఉంది.—అంటే అంటే మనవాళ్లల్లా నలుగురు కలిసి ఓ సంఘం, మరో రెండున్నర మనుషులకు ఇంకో సమితి, ఆపైన శంకర్రా వొకడొచ్చి స్థాపించే మండలి .... అని .... అలా పెట్టుకోరు అరవ్వాళ్లు. వాళ్ల కొకే సంఘం ఉంటుంది. అది చక్కగా పనిచేస్తూంటుంది. ఒకవేళ రెండో సంఘం ఉన్నా రెండూ కలిసి బాగా నడుస్తుంటాయి."

"అయినా ట్రేడ్ యూనియన్ లాగున పురోహితుల సంఘ మేవిటీ—అని ?"

" .... పురోహితుల అవసరం ఉన్నవాళ్లంతా నెలకో రూపాయి రుసుము చెల్లించి ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు. ఏదో వ్రత మనీ, తిథి అనీ అవసరం వస్తే ఠంచన్‌గా పురోహితు డొచ్చి వెళ్తాడు. ఆ విషయంలో ఇబ్బందేమీ ఉండదు—"

"మరి .... అదేవిధంగా ఆంధ్ర పురోహితుల సంఘం లేదేవిటీ ?"

"ఆంధ్ర పురోహితులు 'ఆంధ్రులు' కదుటోయ్—" అని స్నానానికి వెళ్లిపోయాడు చలపతి.

ఆ సాయంకాలం ఆఫీసు లయింతర్వాత—రీగల్ వద్ద కలుసుకున్నారు కంసుడూ చలపతీ .... కనాట్ సర్కస్, ఇన్నర్ సర్కిల్, ఔటర్ సర్కిల్ అంతా తాపీగా తిరిగారు. ఒక మిఠాయి దుకాణంలో కూచుని 'చోలే' తో బాటు 'కుల్చా' (బన్నులా ఉండే మైదా రొట్టె) తిన్నారు. 'చాయ్' తాగారు.

దారిలో చలపతి ఓ సావు 'లీచీ' లు (పెళుసయిన తోలుక్రింద సుంజులా మెత్తగా ఉండే తియ్యటి పండ్లు) కొన్నాడు. అవి తింటూ సినిమా థియేటర్ వైపు నడిచారు.

నాలుగు రోడ్లు కలిసేచోట గుండ్రంగా ద్వీపం లాటిది ఉంది. దాన్ని చూపించి—" ఇది చూశావా... ఇలా వృత్తాకారంలో ఉన్న రోడ్ల జంక్షన్‌ని ఈ ఊళ్లో "గోల్ చక్కర్" అంటారోయ్..... మన హైదరాబాదులో "చౌరాస్తా" అంటారే అలాగన్నమాట. ఈ గోల్ చక్కర్ నుండి నాలుగూ అయిదూ రోడ్లు వృత్త కేంద్రం నుండి వ్యాసార్థాలూ, చక్రపు ఇరుసునుండి ఆకుల్లాగా వ్యాపిస్తాయి. అందుకనే ఈ రోడ్లని "రేడియల్ రోడ్డు" అంటారు—" అని వివరించసాగాడు చలపతి.

రేడియస్ అంటే వ్యాసార్థం. వ్యాసార్థం అనగానే 'పై ఆర్ స్క్వేర్' అన్న హైస్కూలు లెక్కలూ, దానితోబాటే మొట్టికాయల మేష్టారూ గుర్తుకొచ్చారు కంసుడికి. అప్రయత్నంగా నెత్తిమీదికి వెళ్లింది అతడి కుడిచెయ్యి. తన ఆలోచనల మధ్య నుండి బయటపడిన కంసుడికి 'భారత దేశపు జనాభా—దాని తగ్గుదలకు చర్యలు—' అన్న మహత్తర విషయంమీద చలపతి ఇస్తున్న ఉపన్యాసం లాటిది వినపడింది.

".... కనుక ఎప్పుడో 1976 లో మన దేశ జనాభా రెట్టింపు అయిపోతుందన్న భయంకరమయిన నిజాన్ని ఇప్పుడే గుర్తించి ఎంతో దీర్ఘదృష్టితో—దేశమంతటికీ సేవ చెయ్యడానికి ఎటూ అవకాశం లేదు గనుక—కనీసం ఢిల్లీ జనాభా నయినా అదుపులో ఉంచుదామని, డి. టి. యు. అనబడే ఈ ఢిల్లీ నగర బస్ సర్వీస్ వాళ్లు అనన్యమయిన కృషి చేస్తున్నారు. రోజుకు ఎంత లేదన్నా అయిదారుగురి చొప్పున నగర జనాభాని తగ్గించేస్తుంటారు ఈ బస్సుల వాళ్లు ....

"మనుష్యుల దేహాలతో రోడ్లని సిమెంటు చేయాలన్న నమ్మకం గల స్కూటర్లవాళ్లు, వెధవ దేహం విటారుగా ఉంటే నేం, అడ్డంగా రోడ్డుకి సమానాంతరంగా ఉంటే నేం అన్న వేదాంతీయులయిన ఢిల్లీ పాదచారులూ—ముగ్గుర్నీ, నలుగుర్నీ ఒకే సైకిలుమీద ఎక్కించుకుని తీసుకువెళ్లే వీరులు— వీళ్లందరూ యథాశక్తిని బస్ సర్వీస్ వారికి సాయం చేస్తుంటారు. కాని, ఈ గోల్ చక్కర్ లున్నాయి చూశావూ—ఇక్కడికి వచ్చేసరికి చచ్చినట్టు వేగం తగ్గించాలి. లేకపోతే బోల్తా కొట్టితీరవలసిందే .... కనుక ఈ గోల్ చక్కర్ల వలన, 1976 సంవత్సరంమీద బొత్తిగా చూపులేని ట్రాఫిక్ రూల్స్ వలన, బస్సులవాళ్ల మహదాశయానికి విఘాతాలు కలుగుతున్నాయి. అందు ఫలితంగా జనాభా అనవసరంగా పెరిగిపోతున్నది. ఒక్క గది అద్దె 75 రూ. లు అయింది! అయినప్పటికీ అకుంఠితమయిన దీక్షతో బస్సువాళ్లు తమ పని తాము చేసుకుంటూ పోతారు" అని చలపతి సీరియస్‌గా చెబుతున్నపుడు తాను నవ్వడం బాగుండదేమో నని జంకాడు కంసుడు.

.... సినిమాహాలు చేరి 'క్యూ' లో నిల్చున్నారు. టిక్కట్లిస్తున్నారు. ఈలోగా ఓ పొడుగాటి శాల్తీ వచ్చి క్యూ మధ్యలోకి కలవబోయింది. "అయ్యబాబోయ్—క్యూ!"—అని ఎవరో అరిచారు హిందీలో. ఆ పొడుగు శాల్తీ—"నేను గంటాయి నిల్చున్నాను. ఇవుడే సోడా తాగడానికి వెళ్లానన్రా" అంది. ఎవరో ఆ శాల్తీ చెయ్యి పట్టుకు లాగారు. శాల్తీ చెయ్యి ఆ ఎవరో చెంపమీద వేగంగా పడింది. హఠాత్తుగా ఆ ఎవరో చేతిలో కత్తి (!) .... ఆ .... కత్తియే, మెరిసింది. "మార్ డా లూంగా!" వగైరా పదజాలాలు విరిశాయి. ఈ 'రోమాంతిక' దృశ్యం గాంచిన కంసుడితో చలపతి అన్నాడు— "ఇదే నబ్బాయి పంజాబీల కోపం అంటే .... ఇది తెనుగువాళ్ల ఉత్సాహం లాంటిది. రంయ్‌మని సత్యభామలా రాజుకుంటుంది."

పోలీసులు పొడుగు శాల్తీనీ, (గడ్డమూ కత్తితో సహా) 'ఎవరో' నీ లాక్కెళ్లారు.

మామా అల్లుళ్లిద్దరూ లోపలికెళ్లి కూచున్నారు.

చిన్న చిన్న దీపాలు — యవ్వనంలో గుండె చప్పుడు లాటి ఇంగ్లీషు పాటలు— ఉల్లిపొరలు— తెల్ల భుజాలు— మెత్తటి సీట్లు— అబ్బాయిల మీదికి వాలిపోతున్న అమ్మాయిల తలలు—నెక్‌టైలు—గడ్డాలు—మగాడలు—ఆడ మగలు— ఆలుమగలు.

దీపా లారిపోవడంతో వెండితెరకు ప్రాణం వచ్చింది. అయిదారు నిముషాల దాక తెరమీది విషయా లేవీ ఎక్కలేదు కంసుడి బుర్రలోకి.

ఇంటర్వెల్‌లో .... సేమియా కప్పిన ఐస్ క్రీము తిన్నారు పిల్లిద్దరు. దాన్ని 'కుల్ఫా' అన్నాడు చలపతి.

ఇంటర్వెల్ అయింది.

సినిమా కూడా అయింది.

జనగణమన పాడింది రికార్డు. వెండి తెరమీద మూడు రంగులు రెపరెప లాడాయి. దేశభక్తి బలవంతాన వచ్చిపోయింది ....

బస్ స్టాపు చేరారు చలపతీ, కంసుడూ, మరో రెండువందల మందీ .... మూడు బస్సు లొచ్చాయి వెళ్లాయి. రణరంగంలో స్వైర విహారం చేస్తున్నట్టుంది.

హఠాత్తుగా కంసు డనుకున్నాడు—"చలపతి ఏడీ ?" అని. అవును, చలపతి ఏడీ ? లేడు. చలపతి లేడు. నట్ట నడిసముద్రాన నౌక ముక్కలయి పోయినట్టుంది .... బహుశ చలపతి ఆ మూడో బస్సులో ఎక్కిపోయి ఉంటాడేమో— అవును .... పోయే ఉంటాడు .....

చుట్టుపక్కల చూచాడు కంసుడు. చలపతి లేకపోతేనేం, జనం దట్టంగా ఉన్నారు.

నాలుగో బస్ వచ్చింది. దాని రాకను, అల్లంత దూరంలోనే పసిగట్టిన కంసుడు తన శక్తులన్నిటినీ కూడగట్టుకుని, హుంకరించి, దూకాడు జన సముద్రంలోకి—కుడి ఎడమల, తలక్రిందుల, కాళ్లూ, చేతులూ, మొహాలూ మోచేతులూ .....

ఆ అదీ ! ఆ కమ్మీ అందింది. ఆ ! ఆ ! ఇదిగో కుడి పాదం బొటనవేలు బస్‌మీద ఆనింది.

'అమ్మయ్య' అనుకోబోయాడు కంసుడు. కాని, అంగుళం ముందుకు వెళ్లడానికి లేకుండా దట్టమయిన మనుష్యుల గోడ.


సరిగ్గా ఈ సందర్భంలో ఆ జన మహాసముద్రంలో కంసుడి వెనకాల నిల్చునిఉన్న పాతికేళ్ల పంజాబీ సుకుమారి ఒక్కర్తె—'ఏమిటి ఈ శాల్తీ, తామా ముందుకు పోదు, ఇంకొకర్నీ పోనివ్వదూ—' అనుకుని ఎడంచేతి బొటనవేలితో ఆ శాల్తీని ముట్టుకుంది.

కంసుడు పడ్డాడు ఎక్కడో కాదు—నలుగురితో కలిసి రోడ్డుమీద.

బస్సు కదిలింది—పంజాబీ సుకుమారితో సహా.

కంసుడు లేచి నిల్చుని కీళ్లన్నీ పరిజూచుకున్నాడు మోచేతి దగ్గర చొక్కా కొస్త విడిపోయినట్టయింది అక్కడ వెచ్చగా తడిగా కూడా ఉందనిపించింది.

.... "హా !" అని వేదాంతికంగా, పై పెదవితో సగం చిరునవ్వొకటి వెల్గించి—"స్కూటర్" అని చప్పట్లు కొట్టాడు క్రొత్త ఢిల్లీలో క్రొత్తవాడయిన కంసుడు !



---సమాప్తం